A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 146 శుక్రవారం 22 డిసెంబర్ 2023 పేజీలు 4. వేల :4 /

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# మన పిల్లలు ప్రపంచంలోనే దిబెస్ట్‌గా ఉండాలనేదే నా ఆకాంక్ష–సీఎం జగన్

**-రూ. 17,500 ట్యాబ్ లలో, 15,500 విలవైన బైజూస్ కంటెంట్ వేసి ఇస్తున్నాం, దీంతో ప్రతి విద్యార్థికి రూ. 33,000 లబ్ది.**

**-ట్యాబ్‌లలో చదువుకు సంబంధించిన అంశాలే ఉంటాయి.. తల్లిదండ్రులకు ఎలాంటి భయాలు అవసరం లేదు.**

**-జగన్ అప్పులు చేస్తున్నాడని చెబుతునే 6 గ్యారెంటీల పేరుతో జగన్ ఇచ్చేదానికన్నా మూడువంతులు ఎక్కవ ఇస్తామంటున్నారు.**


ఆంధ్ర ప్రగతి చింతపల్లి డిసెంబర్ 21:
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎనిమిదో తరగతి విద్యార్థులకు వరుసగా రెండో ఏడాది కూడా రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్స్ పంపిణీ చేపట్టింది. పేదింటి పిల్లలు అంతర్జాతీయ వేదికపై తమ సత్తాచాటాలన్న సీఎం జగన్ లక్ష్యం మేరకు రూ.620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ గల 4,34,185 ట్యాబ్స్‌ను 9,424 పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి నుంచి సీఎం జగన్ ట్యాబ్‌ల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ప్రసంగించారు.
"మన పిల్లలు ప్రపంచంలోనే దిబెస్ట్‌గా ఉండాలనేదే నా ఆకాంక్ష. పిల్లలకు ఇచ్చే ఆస్తి చదువు మాత్రమే. విద్యార్థులకు మంచి చేస్తుంటే విష ప్రచారం



చేస్తున్నారు. విద్యార్థులకు చెడు చేస్తున్నామంటూ తప్పుడు రాతలు రాశారు. పేద విద్యార్థులపై విషం కక్కొద్దని చెబుతున్నా. దిగజారుడు రాతలు రాయొద్దని చెబుతున్నా.

# యువగళం విజయవంతం

## -లోకేశ్‌ను అభినందించిన చంద్రబాబు



అమరావతి,డిసెంబర్21
యువగళం పాదయాత్రను దిగ్విజయంగా నిర్వహించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను ఆ పార్టీ అధినేత చంద్రబాబు ట్విటర్ వేదికగా అభినందించారు. బుధవారం నిర్వహించిన యువగళం – నవశకం సభను పరిశీలిస్తే ఏపీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటానికి మద్దతు పలికిన జనసేన అధినేతకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పునర్వైభవాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిసిపోతోం దన్నారు. టీడీపీ, జనసేన పొత్తుపై ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని తేలిపోయిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలు మేరకు రాష్ట్ర పునర్నిమాణానికి రెండు పక్షాలూ కట్టుబడి ఉంటాయని చంద్రబాబు తెలిపారు. యువగళం – నవశకం బహిరంగ సభలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో మార్పు కోసం ప్రజలు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.

# ఏపీకి ముందస్తు ఎన్నికలు లేనట్లే.?





ఆంధ్ర ప్రగతి ఢిల్లీ డిసెంబర్ 21: ఏపీకి ముందస్తు ఎన్నికలు లేనట్లే? అని స్పష్టమవుతోంది. ఈ మేరకు ఏపీకి కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీ అసెంబ్లీ గడువు జూన్ 16తో ముగుస్తుందని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది.ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల బదిలీలపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు ఇచ్చింది.ఏపీతో పాటు 2024లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిస్సా రాష్ట్రాలకు ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడేళ్లకు పైగా ఒకే చోట పనిచేసిన అధికారులను వెంటనే బదిలీచేయాలని ఈసీ పేర్కొంది. సొంత జిల్లాల అధికారులను కూడా వేరే జిల్లాలకు బదిలీ చేయాలని స్పష్టం చేసింది. పోలీసు అధికారులతో సహా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని సీఈసీ పేర్కొంది.

# ఏపీలో వాలంటీర్ల జీతం పెంపు

ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం తరఫున ఇంటింటికీ సేవలందిస్తున్న వాలంటీర్లకు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు శుభవార్త చెప్పారు. వచ్చే నెల నుంచి వాలంటీర్ల జీతం పెంచుతున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు కానుకగా మంత్రి ఈ ప్రకనట చేశారు. గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కారుమూరి.. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు కానుకగా వాలంటీర్ల జీతం అదనంగా రూ.750 పెంచనున్నట్లు మంత్రి కారుమూరి చెప్పారు. పెంచిన వేతనాన్ని వాలంటీర్లు వచ్చే నెల 1 నుంచే అందుకుంటారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ పై మంత్రి విమర్శలు గుప్పించారు. వారిద్దరూ కలిసి రాష్ట్రాన్ని దోచుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. అందుకే రాష్ట్రంలో జగన్ పాలన పోవాలని అంటున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతుండగా.. ప్రతిపక్ష నేతలు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జగన్ మరోసారి అధికారాన్ని ఏర్పాటు చేస్తారని మంత్రి కారుమూరి ధీమా వ్యక్తం చేశారు.

# యధావిధిగా సింగరేణి ఎన్నికలు

## - ప్రభుత్వ వినతిని తోసిపుచ్చిన హైకోర్టు



హైదరాబాద్,డిసెంబర్21
సింగరేణి ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ధర్మాసనం తిరస్కరించింది. హైకోర్టు తీర్పుతో ఈనెల 27న సింగరేణి ఎన్నికలు యధావిధిగా జరుగనున్నాయి. సింగరేణి ఎన్నికలపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. సింగరేణి ఎన్నికలను వాయిదా వేయాలని హైకోర్టును ప్రభుత్వం కోరింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన కారణంగా ఎన్నికలను డిసెంబర్ 27కు బదులు వచ్చే ఏడాది మార్చ్‌లో నిర్వహించాలని ప్రభుత్వం కోరింది. ఇప్పటికే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డిప్యూటీ సొలిసిటర్ జనరల్ కోర్టుకు తెలిపారు. గత ప్రభుత్వ హయంలో పలుమార్లు వాయిదా కోరిన వైనాన్ని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఇక మళ్లీ వాయిదా వేయలేమని ధర్మాసనం తేల్చిచెప్పేసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా సింగరేణి ఎన్నికలు నిర్వహిస్తామని గతంలో అండర్ టేకింగ్ ఇచ్చారు కదా హైకోర్టు ప్రశ్నించింది. సింగరేణి ఎన్నికలు డిసెంబర్ 27 నే నిర్వహించాలని హైకోర్టు స్పష్టం చేసింది.

# తప్పంతా ఎమ్మెల్యేలదేనా..? సీఎంకు బాధ్యత లేదా.?




ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 21: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల్లో పోటీ చేసే ఎమ్మెల్యే అభ్యర్థుల మార్పు అంశం వేడి పుట్టిస్తోంది. పూటకో పేరు తెరపైకి రావడం.మంత్రులు, ఎమ్మెల్యేలకు స్థానచలనం, టిక్కెట్ లేదనే వార్తల నడుమ ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో అసంతృప్తికి కారణం అవుతోంది.

రానున్న ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థుల్లో కనీసం మూడో వంతు సభ్యులకు టిక్కెట్లు దక్కకపోవచ్చని చెబుతున్నారు. స్థానిక పరిస్థితులు, ఎమ్మెల్యేల పనితీరు, అవినీతి ఆరోపణలు, ప్రజల్లో అసంతృప్తి వంటివి బేరీజు వేసి వారికి టిక్కెట్లు ఖరారు చేస్తున్నారు. ఇప్పటికే కొందరి పేర్లను అధికారికంగా ప్రకటించారు. నెలాఖరులోగా కనీసం 50 నియోజక వర్గాల్లో మార్పులు చేర్పులు ఉంటాయని విస్తృతప్రచారం జరుగుతోంది.

2024 ఎన్నికల్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి వై నాట్ 175 నినాదంతో ఏడాది క్రితమే ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ప్రతి పక్షమే లేని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటూ తమ పార్టీలో ఓ రకమైన ఆత్మ విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.

అదే సమయంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలు అందించిన ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలతో పాటు వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా కలిగిన ప్రయోజనాన్ని ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించేలా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు.దాదాపు ఏడాదిన్నర క్రితమే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో దాదాపు రెండున్నర లక్షల కోట్ల రుపాయలను ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా నేరుగా ప్రజలకు పంపిణీ చేసినట్టు సిఎం జగన్ పదేపదే చెబుతున్నారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలదేనని ఆదేశించారు.

2019 ఎన్నికల్లో మొత్తం పోలైన ఓట్లలో వైసీపీకి 49శాతానికి పైగా ఓట్లు వచ్చాయి. 151 మంది వైసీపీ తరపున ఎమ్మెల్యేలు గెలుపొందారు. వీరిలో చాలామంది, వ్యక్తిగత ఇమేజ్ కంటే పార్టీ ప్రభావంతో గెలిచిన వారే ఉన్నారు. వైసీపీ విజయానికి కారణాలు ఏమిటనేది గుర్తు చేసుకుంటే ఆ పార్టీ ఆవిర్భావం నుంచి జగన్మోహన్ రెడ్డి ప్రజల్లో తిరుగుతూ చేసిన పాదయాత్రలు ఎక్కువ ప్రభావం చూపించాయి. 2019లో ఘన విజయం సాధించడంలో టీడీపీ వైఫల్యాలు, వైసీపీ ప్రచారాలు, మ్యానిఫెస్టో కూడా ప్రభావం చూపించాయి.

వైసీపీ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే సంక్షేమ పథకాల అమలుకు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో పాటు వాలంటీర్లను నియమించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యలో ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు ప్రకటించారు. దాదాపు రెండేళ్ల పాటు ఈ వ్యవస్థ కొనసాగిన తర్వాత తమకు ఎలాంటి ప్రాతినిధ్యం లేదని ఎమ్మెల్యేల నుంచి తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తమైన తర్వాత వాలంటీర్లను ఎమ్మెల్యేల పరిధిలోకి తీసుకు వచ్చారు.

అధికారంలో ఉన్న నాలుగున్నరేళ్లలో రెండేళ్లు కోవిడ్ లాక్ డౌన్‌లో గడిచిపోయింది. మొదటి ఏడాది అధికారంలో కుదురుకోడానికి సరిపోయిందని... నియోజక వర్గంలో సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రజల అవసరాలు వంటి సమస్యల విషయంలో ముఖ్యమంత్రికి నేరుగా చెప్పుకునే అవకాశం తమకు ఎప్పుడు రాలేదని గోదావరి జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే వాపోయాడు.

తన ప్రాంతంలో కావాల్సిన పనులు మంజూరు చేయించుకోడానికి ముఖ్యమంత్రి దర్శనం దొరకడం కూడా దక్కేది కాదని ఇప్పుడు ప్రజల్లో వ్యతిరేకత అంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశాడు.

ఎన్టీఆర్ జిల్లాకు ఓ ప్రజా ప్రతినిధి కూడా వైసీపీ నాయకత్వం తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికైన తర్వాత నియోజక వర్గం ప్రజలకు ఏమి చేయలేక పోయానని, ప్రజలకు కావాల్సినదంతా ప్రభుత్వం చేసేసింది, కావాల్సినంత సంక్షేమాన్ని ఇచ్చిసిందని చెబుతూ, తాము మాత్రమే ఏమి చేయలేదని పార్టీ భావిస్తే చెప్పడానికి ఏమి ఉంటుందన్నారు. ప్రభుత్వమే ప్రజలకు కావాల్సినదంతా చేస్తే ఎమ్మెల్యే వైఫల్యం అనే ప్రశ్న ఎందుకు ఉంటుందని ఆయన ప్రశ్నించారు.

ప్రజల్లో అసంతృప్తి ఎమ్మెల్యే అభ్యర్థుల మీద ఉందంటే పార్టీ మీద కూడా ఉన్నట్టే కదా కృష్ణా జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి ఒకరు విశ్లేషించారు. ప్రభుత్వం, పార్టీ మీద ఉన్న వ్యతిరేకతను ఎమ్మెల్యేల మీదకు నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

సంక్షేమ పథకాల అమలు చేశామని చెప్పడం తప్ప, జిల్లాలు, నియోజక వర్గాల వారీగా ఐదేళ్లలో ఏమి అభివృద్ధి చేశారనేది చెప్పుకునే పరిస్థితి లేకపోవడమే అసలు సమస్య అని విజయవాడలో ప్రస్తుతం టిక్కెట్ దక్కదని ప్రచారం జరుగుతున్న ఓ నాయకుడు వివరించారు.

తన మీద ప్రజల్లో అసంతృప్తి ఉన్నట్టే తనకు కూడా తనకు చాలా అసంతృప్తులు ఉన్నాయని, వాటికి సమాధానం ఎవరు చెబుతారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి దర్శనం కోసం ఎన్నిసార్లు ప్రయత్నించినా దొరకదని, ఒకరిద్దరు అధికారులు, సలహాదారులకు తమ ఇబ్బందులు చెప్పుకోవాల్సి వచ్చేదని అసహ?నం వ్యక్తం చేశారు.

మొత్తం మీద రాష్ట్ర వ్యాప్తంగా క్లీన్ ఇమేజ్ ఉన్న కొత్త ముఖాలతో ఎన్నికల్లోకి వెళ్లాలన్న వైసీపీ వ్యూహం పార్టీ నాయకుల్లో కొత్త రకం చర్చకు కారణమైంది. వైసీపీ వ్యూహాలు ఎంత మేరకు ఫలితాలన్నిస్తాయనేది ఎన్నికల్లో తేలాల్సి ఉంది. వైసీపీలో పూర్తి స్థాయి నిర్ణయాధికారం జగన్మోహన్ రెడ్డిదే కావడంతో మార్పులు, చేర్పులు, ఫలితాలకు కూడా ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

# 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు.

**-మొదటి విడతలో 4930 బైజూస్ ట్యాబ్‌లు.**

**-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 21:
జిల్లాలో ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేస్తోందని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు.గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లు పంపిణీ లాంఛనంగా ప్రారంభించే కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హాబీబుల్లా, జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి తదితరులు వీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ 2023-2024 విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 18,554 మంది విద్యార్థులు ఎనిమిదవ తరగతి చదువుచున్నారని, మొదటి విడతలో 4930 మంది విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. దాదాపు రూ.17,500కు పైగా మార్కెట్ విలువ గల ట్యాబ్, రూ.15,500 విలువ గల బైజూస్ కంటెంట్ తో కలిపి ప్రతి 8వ తరగతి విద్యార్థికి ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. 8వ తరగతితో పాటు 9,10 తరగతుల బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్ లు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే నాడు నేడు కింద ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి అన్ని సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. విద్యార్థులు సాకేతిక పరిజ్ఞాన్ని పెంచుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిందన్నారు.అనంతరం అతిథులు 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఉప విద్యాశాఖాధికారి మహబూబ్ బేగ్, సమగ్ర శిక్ష కార్యాలయ కోఆర్డినేటర్ లలిత, విద్యాశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# జననేత జగనన్న జన్మదినం.. రాష్ట్ర ప్రజలకు పండుగ దినం - శిల్పా రవి రెడ్డి.

**- ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 21:
జననేత జగనన్న జన్మదినం రాష్ట్ర ప్రజలందరికీ ఒక పండుగ దినం అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణంఎమ్మెల్యే కార్యాలయంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జననేత జగనన్న జన్మదినం రాష్ట్ర ప్రజానికానికి ఒక పర్వదినం అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను, పారదర్శక పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పది కాలాలపాటు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ ఫలాలను చేర్చిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. ప్రతి గడపలో ప్రతి ఇంటిలో జగనన్నను ఒక సభ్యునిగా ఒక అన్నగా, ఒక తమ్ముడిగా, ఒక మామయ్యగా చూసుకుంటున్నారన్నారు. ప్రజందరిచల్లని దీవెనలతో రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలిస్తున్నారని తెలిపారు. ప్రతి గడపగడపలో జగనన్న పేరును తలుచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని, రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధించి ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అధికార పీఠాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా,రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ మబ్బున్నిసా,రాష్ట్ర బెస్త సంగం డైరెక్టర్ చంద్ర శేఖర్,రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ కాజీ అబ్దుల్ కలాం.రామలింగారెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగి శెట్టి శ్రీధర్,పామ్ శవాలి,నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, పున్న శేషయ్య,జకీర్ హుసేన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరం సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు టివి రమణ క్రిస్టియన్ మైనారిటీ జనరల్ సెక్రటరీ కారు రవికుమార్,మున్సిపల్ కౌ న్స లర్స్,కోఆప్షన్ నెంబర్లు వార్డు ఇన్చార్జిలు వైసీపీ సీనియర్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



# పేదల పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ట్యాబ్ ల పంపిణీ-ఎమ్మెల్యే శిల్పా రవి

**- ప్రభుత్వ బడుల్లో 8వ తరగతి చదివే పేద పిల్లలకు ట్యాబ్ల పంపిణీ.**

**- నంద్యాల పట్టణం పొన్నాపురం ఎంపీయూపీ స్కూల్ నందు విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్ల పంపిణీ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 21:
పేదల పిల్లల ఉజ్వల భవిషత్తే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి విద్యావిప్లవానికి శ్రీకారం చుట్టారని, పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు పేదరికం అడ్డురాకూడని ఉచితంగా విద్యాపరమైన అన్ని సదుపాయాలను అందిస్తున్న దార్శనికత కలిగిన ఏకైక ముఖ్యంత్రి జగనన్న మాత్రమేనని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పట్టణం పొన్నాపురం కాలనీ ఎంపీయూపీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే జైజ్యూస్ ట్యాబ్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదరికంలో ఉన్న వారి పిల్లలకు ఆంగ్లమాధ్యమంలో చదివించేందుకు సాధ్యపడని పరిస్థితి రాకూడదన్న సమున్నత ఆశయాలను కలిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కార్పోరేట్ స్థాయికి ధీటుగా అన్ని విద్యాపరమైన అవసరాలను కల్పించారన్నారు. ఇంగ్లీష్ మీడియంలో పేదల పిల్లలు చదవాలన్న నిస్వార్థం లేని మనసున్న ముఖ్యంత్రిగా చిన్నారుల మావయ్యగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టారన్నారు. తమపిల్లలే ఇంగ్లీష్ మీడియంలో చదవాలి, పేదల పిల్లలు చదువకూడదన్న టీడీపీ నాయకుల మాదిరి స్వార్థబుద్ధిలేని ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యావిప్లవాన్ని రాష్ట్రంలో తీసుకువచ్చారన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలలకు మహర్దశవచ్చిందన్నారు. పిల్లల తల్లిదండ్రులు కేవలం వారి పిల్లలను బడులకు పంపితే పిల్లల చదువు భారమంతా తనపైనే ఉంచుకున్నారన్నారు. విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పరచూరి నారాయణమ్మ, వార్డు ఇంచార్జి శ్రీరాములు, ఎంఈఓ బ్రహ్మం, పాఠశాల హెచ్ఎం, మధుసూదన్ గౌడ్, జంబులయ్యగౌడ్, శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మన పిల్లలు ప్రపంచంలోనే దిబెస్ట్‌గా ఉండాలనేదే నా ఆకాంక్ష-సీఎం జగన్

పేద పిల్లల చేతిలో ట్యాబ్‌లు ఉంటే చెడిపోతారంట. పేద విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో చదవద్దా?. పేద పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదవితే తెలుగు అంతరించుకుపోతుందట. పేదలకు మంచి చేస్తుంటే మీకెందుకు ఈ కడుపుమంట. పేదల పిల్లలకు మంచిచేస్తుంటే కొందరు ఏడుస్తున్నారు. ఇటువంటి దిక్కుమాలిన రాజకీయాలతో యుద్ధం చేస్తున్నాం" అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు. గిట్టని వాళ్లు జగన్ దుబారా చేస్తున్నాడంటూ మాట్లాడుతున్నారని, దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు ఈ స్థాయిలో ఖర్చుచేయలేదని ఖర్చు చేసే ప్రతీ రూపాయి భావితరాల కోసమే అని సీఎం పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిలో ఉన్న పిల్లలంతా వీరే మన భవిష్యతని, వీరంతా మన వెలుగులని, వీరంతా మన తరువాత కూడా మన రాష్ట్ర భవిష్యత్ నిలిపే మన వారసులని సీఎం జగన్ అన్నారు. వీరి భవిష్యత్ గురించి ఆలోచించి, మన రాష్ట్రంలో ఉన్న పిల్లలు పోటీ ప్రపంచంతో గెలవాలని ఈ 55 నెలలు ప్రతి అడుగు కూడా ఒక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే దిశగా అడుగులు పడ్డాయని సీఎం జగన్ తెలిపారు.

అందులో భాగంగానే వరుసగా రెండో ఏడాది ఈ రోజు ప్రభుత్వ బడుల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 10 రోజుల పాటు ప్రతి ఎమ్మెల్యే ప్రతి మండలాన్ని సందర్శించేలా ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చే మంచి కార్యక్రమం ఇదని అన్నారు. ప్రభుత్వ బడుల్లో చదివే 8వ తరగతి విద్యార్థులకు రూ.620 కోట్లు ఖర్చు చేస్తూ ఈ రోజు ట్యాబ్‌లు ఇస్తున్నామని, డిజిటల్ విప్లవంలో భాగంగానే గత ఏడాది కూడా నా పుట్టిన రోజున రూ.686 కోట్లతో 5.15 లక్షల ట్యాబ్‌లను పిల్లలకు, చదువులుకు చెబుతున్న టీచర్లకు పంపిణీ చేశామని చెప్పారు. పిల్లలకు అవసరమైన బైజూస్ కంటెంట్‌ను ఆఫ్‌లైన్ సైట్‌లో పని చేసేలా అప్‌లోడ్ చేసి ఇస్తున్నామని, ప్రతి పిల్లాడికి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా ఈ ట్యాబ్‌లు ఉపయోగపడుతున్నాయని స్పష్టం చేశారు.

"ఈ ట్యాబ్‌లు రిపేరైతే మీ హెచ్ఎంకు ఇవ్వండి, లేదా గ్రామ సచివాలయాల్లో ఇవ్వండి..వాళ్లు రసీదు ఇస్తారు. వారం రోజుల్లోనే మీకు రిపేరీ చేసి ఇస్తారు. అలా కాకపోతే ఇంకో ట్యాబ్ ఇస్తారు. సెక్యూర్ మొబైల్ డివైజ్ మేనేజ్‌మెంట్ ద్వారా ఏం జరుగుతుందంటే..పిల్లాలు పాఠాలు, లెర్నింగ్‌కు సంబంధించిన అంశాలు మాత్రమే చూడగలుగుతారు. పిల్లలు ఏం చూస్తున్నారన్నది ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా తెలుస్తుంది. వీటి పట్ల ఎలాంటి ఆందోళన అవసరం లేదు. ఈ ట్యాబ్‌లు మంచి చేసే ఒక ఇంధనంగా ఉంటుంది" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

రూ. 17,500 ట్యాబ్ లలో, 15,500 విలవైన బైజూస్ కంటెంట్ వేసి ఇస్తున్నాం, దీంతో ప్రతి విద్యార్థికి రూ. 33,000 లబ్ధి

ఈ ట్యాబ్ మార్కెట్ విలువ రూ.17,500 ఉంటుందని, దీనికి తోడు బైజూస్ కంటెంట్ శ్రీమంతులు కొనుగోలు చేసి డౌన్‌లోడ్ చేసుకోవాలంటే రూ.15 వేలు చెల్లించాల్సి ఉంటుందని, ఈ కంటెంట్‌ను ఉచితంగా ట్యాబ్‌లో డౌన్‌లోడ్ చేసి ట్యాబ్‌లు ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఈ ట్యాబ్ విలువ అక్షరాల రూ.33 వేలు అని విద్యార్థికి రూ.33వేల లబ్ధి చేకూరుతుందని అన్నారు.

"ఈ పిల్లలందరిని కూడా ఇంత ఖర్చు చేసి వారి చేతుల్లో ఎందుకు పెడుతున్నామంటే కారణం.. నా పిల్లలు దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో నిలవాలని వాళ్ల మేనమామగా చేస్తున్నాను" అని సీఎం జగన్ అన్నారు.

జగన్ అప్పులు చేస్తున్నాడని చెబుతున్నారు.. మళ్లీ ఆరు గ్యారెంటీ పేర్లతో మేనీపేస్టో అంటారు.. అందలో కూడా జగన్ ఇచ్చేదానికన్నా మూడువంతులు ఎక్కవ ఇస్తామని చెబుతున్నారు. ప్రజలు దయచేసి మోసపోవద్దని కోరుతున్నా సీఎం జగన్

ప్రతి స్కూల్‌లో కూడా 6వ తరగతి నుంచి పైబడిన ప్రతి క్లాస్ రూమ్‌ను కూడా డిజిటలైజేషన్ చేసే దిశగా అడుగులు పడుతున్నాయని, నాడు%--%నేడు పూర్తి చేసుకున్న 6 నుంచి 12వ తరగతి వరకు ప్రతి క్లాస్ రూమ్‌లో ఇంటారాక్ట్ ఫ్లాట్ ఫ్లానల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని సీఎం తెలిపారు. ఇప్పటికే నాడు%--%నేడు మొదటి ఫేజ్ పూర్తి చేసుకున్న 15వేల స్కూళ్లలో ఇప్పటికే 30,213 క్లాస్ రూమ్‌ల్లో ఐఎఫ్‌పీ పెట్టామని, 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ ల్యాబ్‌లు తీసుకువచ్చామని, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేశామని, ఇందుకోసం రూ.420 కోట్లు ఖర్చు చేశామని సీఎం వివరించారు.

నాడు%--%నేడు 2వ దఫా పనులు వేగంగా జరుగుతున్నాయని, మరో 31,834 క్లాస్ రూములను డిజిటలైజేషన్ చేస్తామని, పూర్తిగా 62,097 క్లాస్ రూములు జనవరి 30వ తేదీ కల్లా పూర్తి అవుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలకు ఐఎఫ్‌పీలు బిగించడమే కాకుండా అన్నింటిలో కూడా ఎస్‌డీ కార్డులు, ఆండ్రాయిడ్ బాక్స్‌లు, ఐఎఫ్‌పీ ప్యానల్ ఉన్న చోట బైజూస్ కంటెంట్ అప్‌లోడ్ చేయిస్తున్నాం. క్లాస్ రూమ్‌ల్లోనే బైజూస్ పాఠాలు ఉంటాయని, పిల్లలకు కన్ఫూజన్ లేకుండా అవే పాఠాలు చెబుతారని, ట్యాబ్‌లో అదే కంటెంట్ ఉంటుందని, ఇది పిల్లలకు పూర్తిగా ఉపయోగపడుతుందని సీఎం పేర్కొన్నారు.

ట్యాబ్‌లలో చదువుకు సంబంధించిన అంశాలే ఉంటాయి.. తల్లిదండ్రులకు ఎలాంటి భయాలు అవసరం లేదు.

"ఈ ట్యాబ్ పాఠాల్లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్‌లో డౌట్లు వస్తే ఎవరు చెబుతారన్న సందేహం ఉంటుంది. అందుకే ఈ సారి పిల్లలకు ఇచ్చే ఐ ప్యాడ్లో ఒక యాప్ అప్‌లోడ్ చేయించాం. ఇందులో డౌట్ క్లియరెన్స్ యాప్ ఉంటుంది. దీన్ని వాడుకుని పిల్లలకు ఏ డౌట్ ఉన్నా కూడా క్లియర్ అవుతుంది. ఇంత ధ్యాస పెట్టి పిల్లలు ఏం చదువుతున్నారు. ఎలా చదువుతున్నారు. ట్యాబ్లో ఏమున్నాయి. వాటిని ఇంకా సులభతరం చేయాలని ఆలోచన చేస్తూ..మీ పిల్లల గురించి తాపత్రయపడే వాళ్ల మేనమామ ప్రభుత్వం ఇక్కడ ఉంది అని చెప్పడానికి సంతోషపడుతున్నా.. రాబోయే రోజుల్లో పిల్లలు ఇంకా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఇతర విదేశీ భాషలు నేర్చుకునేలా డూయేలింగ్ యాప్ అప్‌లోడ్ చేయిస్తున్నాం. ఈ ట్యాబ్‌లు నిరంతరం పిల్లలకు తోడుగా ఉండే ట్యూటర్‌గా అండగా నిలబడుతుంది. వారి ప్రయాణంలో అన్ని రకాలుగా పిల్లలకు సహకారం అందుతుంది" అని సీఎం వివరించారు.

"పిల్లలందరూ కూడా ఏపీలో బెస్ట్‌గా ఉండాలని కాదు.. ప్రపంచంలోనే బెస్ట్‌గా ఉండాలని నేను చూస్తున్నాను. దాని కోసం ప్రాథమిక స్థాయి నుంచే అంటే 3వ తరగతి నుంచి పిల్లలను సిద్ధం చేసేలా అమెరికాకు చెందిన టోఫెల్ ఈటీఎస్‌తో ఒప్పందం చేసుకున్నాం. ఈ రోజు టోఫెల్‌ను ఒక పిరియడ్‌గా కేటాయిస్తూ తర్ఫీదు ఇచ్చేలా 3వ తరగతి నుంచి మొదలుపెడుతున్నాం. ఆలోచన చేయమని అడుగుతున్నాను " అని సీఎం అన్నారు.

ఇంతగా తపన పడుతున్న మనందరి ప్రభుత్వంపై, మంచి చేస్తున్న ప్రభుత్వంపై కొందరు బురద జల్లుతున్నారని సీఎం ధ్వజమెత్తారు. పేదవాడు పేదవాడిగా మిగిలిపోకూడదని మీ జగన్ ఆరాటపడుతున్నాడని అన్నారు. దురుద్దేశంతో ఎలాంటి కుట్రలు చేస్తున్నారని ప్రజలు గమనించాలని కోరారు.

"పేద పిల్లలకు ట్యాబ్‌లు ఇస్తుంటే ..ఇవ్వకూడదట. ట్యాబ్‌లు చేతిలో ఉంటే పిల్లలు చెడిపోతారట.పిల్లలు చెడిపోతున్నారని ప్రతి రోజు పని గట్టుకొని నా పై విమర్శలు చేస్తున్నారు. ఆ పత్రిక యాజమాన్యాన్ని, ఆపత్రికను సమర్థించే రాజకీయ నాయకులను ఒక్కటే అడుగుతున్నాను. ఇంత దిగజారి రాతలు రాయకండి అని అందరికి చెబుతున్నాను. పేదవర్గాల పిల్లల మీద ఇంతగా విషం కక్కకండి అని చెబుతున్నాను. పేద పిల్లలకు మంచి జరుగుతుంటే ఇంత కడుపు మంట వద్దని చెబుతున్నాను" అని సీఎం జగన్ హితవు పలికారు.

జగన్ అప్పులు చేస్తున్నాడని చెబుతునే 6 గ్యారెంటీల పేరుతో జగన్ ఇచ్చేదానికన్నా మూడువంతులు ఎక్కవ ఇస్తామంటునని మోసం చేస్తున్నారు.

నిన్న ఇదే పచ్చ మీడియా అంతా కూడా ఒకవైపు జగన్‌కు పది తలకాయలు చూపించారని, రాష్ట్రమంతా అప్పులపాలైందని రాస్తారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు చంద్రబాబు మేనిఫెస్టో అని చెప్పి ఆరు గ్యారంటీలు చెబితే పాతక శీర్షికలో రాస్తారని ఎద్దేవా చేశారు. వారి ఇచ్చేవి చూస్తే జగన్ ఇచ్చేదానికన్నా వారు చెప్పేది మూడింతలుందని, ఎంత మోసం చేస్తున్నారో ప్రజలు ఆలోచన చేయాలని సీఎం జగన్ కోరారు.. గతంలో 2014లో వాళ్లే అధికారంలో ఉన్నారని, ఆ రోజు రూ.87వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తామని మోసం చేశారని,. పొదుపు సంఘాల మహిళలను మోసం చేశారని ఇంటింటికి జాబ్ ఇస్తామన్నారని, జాబ్ ఇవ్వకపోతే రూ.2 వేల నిరుద్యోగ భృతి అన్నారని ఒక్కరికి కూడా ఇవ్వలేదని సీఎం గుర్తు చేశారు. ఇంతదారుణంగా అడ్డగోలుగా 2014 నుంచి 2019 దాకా అందర్ని మోసం చేశారని సీఎం మండిపడ్డారు. చివరికి టీడీపీ మేనిఫెస్టో ను వెబ్‌సైట్ నుంచి తీసేశారని, ప్రజలు కొడతారని భయపడి నెట్‌లో లేకుండా చేశారని విమర్శించారు.

కానీ, మీ బిడ్డ పరిపాలనలో మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీతలా భావించి 99 శాతం హామీలు నెరవేర్చి మీ ముందుకు వచ్చానని సీఎం ఉద్ఘాటించారు. నేరుగా బటన్ నొక్కి రూ.2.40 లక్షల కోట్లు నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశానని, ఎక్కడా లంచాలు లేవని, ఎక్కడా వివక్ష లేదని, మీ బిడ్డ ఇలా బటన్ ఎలా నొక్కగలుగుతున్నాడని ప్రశ్నించారు. నేరుగా డబ్బులు ఎలా జమ చేశారో గమనించాలని, గత పాలకులు ఇలా ఎందుకు చేయలేకపోయారో ఆలోచన చేయాలని ప్రజలను సీఎం కోరారు. అప్పుల్లో పెరుగుదలలో కూడా అప్పటి కంటే ఇప్పుడు చాలా తక్కువ. మరి మీ బిడ్డ ఎందుకు చేయగలుగుతున్నాడు. చంద్రబాబు ఎందుకు చేయలేదో ఆలోచన చేయండి


# గిరిజన పేద విద్యార్థుల పట్ల సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ.

**-ఏపిగిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్. -గిరిజన విద్యార్థినిల మధ్య ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 21:
సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థినిలకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు.అట్టడుగునా నివసిస్తున్న గిరిజన విద్యార్థుల పట్ల విద్య ఔన్నత్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వైవిధ్య, విద్య పథకాలతో ప్రతిభను ప్రోత్సహిస్తుందని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ పేర్కొన్నారు.
గురువారం నంద్యాల పట్టణంలోని స్థానిక గిరిజన బాలికల వసతి గృహంలో గిరిజన ప్రజా సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను విద్యార్థినిలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. నిరుపేద గిరిజన100 మంది విద్యార్థినులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులకు మిఠాయిలు తినిపించి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమనుద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ మాట్లాడుతూ అన్ని వర్గాలతో పాటు నిరుపేద గిరిజనులకు అన్ని సంక్షేమ పథకాలతో వారి అభివృద్ధికి తోడ్పాటు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క విద్యార్థిని



విద్యార్థులకు చదువుకోవడానికి నాడు నేడు పథకం కింద పాఠశాలలను రూపురేఖలు మార్చి కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు విప్లవత్మకమైన నిర్ణయాలు తీసుకొచ్చి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలన్న పేదల విద్యార్థుల కలను సాకారం చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చేలా కృషి చేస్తున్నారన్నారు అదేవిధంగా నంద్యాల ఎమ్మెల్యే అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఇది అభివృద్ధి కాదా అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టి వాడ వాడల వీధి వీధిలో సిసి రోడ్స్ డ్రైనేజీలు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా అర్బన్ హెల్త్ సెంటర్లు అంగన్వాడి సెంటర్లు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ నంద్యాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిపిఎస్ యువజన నాయకుడు విక్రమ్ నాయక్, పులి నాయక్ కటారి నాయక్, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# గిరిజనుల అభివృదే ప్రభుత్వ ధ్యేయం.

**-గిరిజన శంఖారావం వాల్ పోస్టర్ ఆవిష్కరణలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి.**

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె డిసెంబర్ 21:
వైయస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి తెలిపారు.గురువారం బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో జనవరి 7న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే గిరిజన శంఖారావం వాల్ పోస్టర్లను గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, రాయలసీమ జిల్లాల ఇన్చార్జి రవీంద్ర నాయక్ తో కలిసి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులు సంకటితమై ఐక్యమత్యంతో ఉంటే మరింత అభివృద్ధి చెందుతారన్నారు. నియోజకవర్గంలో గిరిజన ప్రాంతాలన్నీ పర్యటించి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుని వెంటనే ప్రభుత్వ యంత్రాంగంతో సమస్యలు పరిష్కారం దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వంలోనే గిరిజనులకు ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు. అమాయక గిరిజనుల పైన గత ప్రభుత్వ హయాంలో దాడులకు దిగితే వారికి అండగా నిలిచామన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. జనవరి 7న జరిగే గిరిజన శంఖారావం భారీ సభకు బనగానపల్లె నియోజకవర్గం నుండి వేలాదిమంది గిరిజనులు తరలి వెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె జిపిఎస్ నాయకులు ఏరుకుల రామాంజి, ఎంపీపీ ఈశ్వర్ నాయక్, సక్రు నాయక్, విక్రమ్ నాయక్, రామచంద్రనాయక్ హనుమ నాయక్, వెంకటేష్ నాయక్, ప్రసాద్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా అంగన్వాడీలు ఉరివేసుకుని నిరసన

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 21:
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందుకు నేను విన్నాను- నేను ఉన్నాను మీ కుటుంబంలో వెలుగులు నింపుతామని ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి అని తల మీద చేయి వేసి, ముద్దులు పెట్టి హామీనిచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయిన నేటి వరకు అమలు చేయకపోవడం వలన గత పది రోజుల సమ్మెలో అనేక రూపాల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేయడం జరిగిందని సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా వెలుగులు నింపుతామన్న జగన్మోహన్ రెడ్డి మా కుటుంబాలను చీకట్లోకి పడవేస్తున్నాడని,మాకు చావే గతి అంటూ అంగన్వాడీలు ఉరివేసుకుని నిరసన తెలియజేయడం జరిగిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దర్శనం. లక్ష్మణ్ కే మహమ్మద్ గౌస్ పట్టణ కోశాధికారి.పి వెంకట లింగం ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మల, ప్రాజెక్టు కార్యదర్శి సునీత లు అన్నారు.
నంద్యాల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా మూకుమ్మడిగా 300 మంది అంగన్వాడీ కార్యకర్తలు , ఆయాలు ఉరివేసుకుని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు కార్యదర్శి సునీత అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు చాలా ఘనంగా జరుపుకుంటున్నారని చాలా సంతోషంగా హంగు ఆర్భాటాలు చేపడుతున్నారని కానీ మా కుటుంబాల్లో చీకట్లో అలముతున్నాయని ఇప్పటికైనా వెంటనే స్పందించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, గ్రాట్యూటి ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే సీఎంగా చివరి బర్త్డే జరుపుకోవాల్సివస్తుందని లేకుంటే వైసీపీకి పుట్టగతులు లేకుండా ప్రజలను లబ్ధిదారులను గర్భవతులను బాలింతలను ఐక్యం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు నాగరాణి, ప్రాజెక్టు నాయకురాలు ప్రసన్న, సారమ్మ, లలితమ్మ,



కాశమ్మ, మదర్ బి, సరస్వతి, లతోపాటు 300 మంది అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొనడం జరిగింది. ఈ పదవరోజు అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా ఆలమేవా అధ్యక్షుడు అబులైజ్ ,వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గంగాధర్ శెట్టి పాల్గొని మద్దతుగా మాట్లాడటం జరిగింది.

# గంజాయి అమ్ముతున్న వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 21:
నంద్యాల టౌన్ నందు నిరంతరం గంజాయి అమ్ముతూబీ రవాణా చేస్తూ పట్టణం లో ప్రజలకు గంజాయిని అమ్ముతూ ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తన కార్యకలాపాలతో ప్రజలకు ప్రమాదకరముగా మారుతున్నదని , ఈ కింద తెలిపిన వ్యక్తిని పిడియాక్ట్ క్రింద నిర్బంధము చేయడం జరిగినది జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి తెలిపారు.నిర్బంధితురాలి పేరు వివరాలు :వరికుంట్ల సీతమ్మ, వయస్సు: 59 సం?లు, %w/శీ% కీ?శే? వరికుంట్ల ప్రభాకర్ , నూనేపల్లి నంద్యాల పట్టణం మరియు నంద్యాల జిల్లా. గడిచిన కొన్ని సంవత్సరాల నుండి పై వ్యక్తి 05 గంజాయి కేసులలో పాల్గొని చాలా ప్రమాదకరమైన వ్యక్తిగా మారినది. ఈమె పై ఇప్పటివరకు 05 కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన ఈమెలో ప్రవర్తన లో ఎలాంటి మార్పు రాలేదు.




సదరు విషయము పై నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి కలెక్టర్ డాక్టర్ మనీజీర్ జిలాని సామాన్ కి ప్రతిపాదనలు పంపగా కలెక్టర్ ఆమె పై పిడి యాక్ట్ కు ఉత్తర్వులు జారీ చేసినారు.
21.12.2023 వ తేదిన నంద్యాల 3 టౌన్ సిఐ నరసింహులు గారు మరియు ఎస్సై బాబు ఇంకా డబ్ల్యూ ఎస్ ఐ నగీన సిబ్బంది, ఈమెను అదుపులోకి తీసుకొని ఈ దినము అనగా 21.12.2023 వ తేదీన మద్యానము 02.00 గంటలకు కేంద్ర కారాగారము , కడప జైలుకు తరలించడము అయినది.

# పచ్చ కళ్లద్దాలు తీసి నంద్యాల అభివృద్ధి చూడండి.

**- ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 21:
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 37వ వార్డు నందమూరి నగర్ లో 198వ రోజు కౌన్సిలర్ సంజిద, వార్డ్ ఇంచార్జ్ యూసఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి కి ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ ఆప్యాయత దక్కుతోంది. ప్రభుత్వం అందించే పథకాల వివరాలుతెలుసుకుంటున్నందుకు స్థానిక ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మా సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, మా ఎమ్మెల్యే అయిన మీకు మా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ప్రజలు దీవిస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల తీరును తెలుసుకునే కొత్త ఒరవడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నివర్గాల



ప్రజల కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలియజేశారు. నంద్యాలలో గతంలో ఎన్నడు లేనివిధంగా అభివృద్ధి జరుగుతుంటే తెలుగుదేశం నాయకులు మాత్రం అభివృద్ధి జరగలేదంటూ చెప్పడం తగదని మీ కళ్ళకు ఉన్న పచ్చ పొరలను తొలగించి చూస్తే అభివృద్ధి కనబడుతుందని వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నడు జగడంత అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో చేశామని ప్రజల ఆశీస్సుల తో 2024 ఎన్నికలలో మరోసారి నంద్యాలలో వైయస్సార్ జెండా ఎగరవేస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, నంద్యాల పట్టణ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్స్ కృష్ణమోహన్ కలాం భాష, సంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు టివి రమణ, వార్డు వైసిపి నాయకులు అస్లాం, మాలిక్, వసీంఖాన్, సర్దార్,శేఖర్, లింగమయ్య, కుమార్, వైసిపి నాయకులు,రహంతుల్లా, జలీల్, ఆర్ల వెంకటస్వామి, మున్సిపల్ సిబ్బంది ,రెవెన్యూ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# పదవ రోజుకు చేరుకున్న అంగన్వాడీల ధర్నా.




ఆంధ్ర ప్రగతి పాణ్యం డిసెంబర్ 21:
అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెను 10వ రోజుకు చెరుకున్న సందర్భంగా పాణ్యం లో ఎంపీడీఓ ఆఫీస్ ముందు జరుగుతున్న సమ్మె శిబిరంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా నాయకుడు బత్తిని ప్రతాప్ మద్దతు, సంఘీభావం తెలిపి మానవ హారంగా వినూత్నంగా నిరసన తెలియజేడం జరిగింది.ఈరోజు పాణ్యం లో జరగబోయే ఎన్నికలలో సరైన బుద్ధి చెబుతామని గత 10 రోజులనుండి పాణ్యం ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వాలని 10 రోజులనుండి ప్రయత్నం చేయగా ఈరోజు సమయం ఉందో ఉన్నటువంటి గవర్నమెంట్ హై స్కూల్ ఆవరణంలో ఒక ప్రోగ్రాంకు హాజరు అయ్యారు ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లగా ఆయన మా కంటే ముందే వెనుతిరిగి వెళ్ళిపోయాడు. పాణ్యం మండల కేంద్రంలో దాదాపుగా 84 మంది అంగన్వాడీలు హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు ప్రజల జీత ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజా నాయకుడు ప్రజల నుండి వినతి పత్రం తీసుకోక పో వడం చాలదారుణం అంగన్వాడీలు హెల్పర్లను చులకనగా చూసి చూడనట్టు వెళ్లిపోవడం చాలా దారుణం రాబోయే రోజులలో ఇక్కడ ఉన్నటువంటి ఎమ్మెల్యేకు అంగన్వాడి హెల్పర్ల యొక్క సత్తా ఏమిటో ఎన్నికల్లో చూపిస్తామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వెంకటమ్మ మాట్లాడుతూ.. విద్య బుద్ధులు నేర్పిస్తున్నటువంటి మమ్మల్ని మా బాధల్ని పట్టించుకోలేని ఎమ్మెల్యే మాకు అవసరం లేదని తేల్చి చెప్పేసింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి భాస్కరఅలాగే వెంకటమ్మ సుభద్రమ్మ ప్రభావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్యారేజీ వాహన యజమానులకు అవగాహన కల్పించిన ఆర్టీవో రఫీ



కందుకూరు,
కాంట్రాక్టు క్యారేజీ వాహనముల యజమానులతో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి వారి కార్యాలయమునందు సమావేశము ఏర్పాటు చేయుట జరిగినది . ఈ కార్యక్రమములో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి ఎస్ కె యండి రఫీ మాట్లాడుతూ కందుకూరు పరిధిలో 12 కాంట్రాక్టు క్యారేజీ బస్సులు ఉన్నాయని తెలుపుతూ కాంట్రాక్టు క్యారేజీ వాహనముల యజమానులకు వాహనము బయలుదేరుటకు ముందుగానే వాహనము యొక్క పూర్తి మెయింటెనెన్సు చూసుకోవలెనని మరియు వాహనంలో ప్రయాణించే వ్యక్తుల యొక్క పూర్తి వివరములు వాహనంలో ఉంచుకోవలెనని అదేవిధంగా వాహనము యొక్క ధ్రువపత్రాలు అనగా ఫిట్నెస్, పర్మిట్, టాక్స్, ఇన్సూరెన్సు , పొల్యూషన్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ చెల్లుబాటులో ఉండే విధముగా చూసుకోవలెనని తెలియజేయుట జరిగినది. ప్రతి ఒక్క వాహనములో తప్పనిసరిగా ఇద్దరు డ్రైవర్స్ ఉండవలెనని అదేవిధంగా శబరిమల సీజన్ కావునా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు మరియు పలు సూచనలు చేయుట జరిగినది. శబరిమల భక్తులకు వారు వెళ్లి వచ్చు వరకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వారిని సురక్షితముగా గమ్యస్థానములకు చేర్చాలని వారి పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని తెలియజేసారు.

# దేశాన్ని మోడీ,రాష్ట్రాన్ని జగన్ లు అప్పుల్లో ముంచారు.

-రాష్ట్రానికి ప్రత్యేక హెూదా,రైతులకు 3 లక్షల వరకు రుణమాఫీ. -ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ.


-న్యాయవాదుల దీక్షకు,%డ% అంగన్వాడీల దీక్షకు సంఘీభావం ప్రకటించడం జరిగింది.

-ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను సవరిస్తాం. -అంగన్వాడీ ల సమస్యలను పరిష్కరిస్తాం.

-డోన్ లో రైతు బజార్లను ఏర్పాటు చేస్తా%శీ. %-దేశంలో రిజర్వేషన్లు తీసేయాలనే కుట్ర జరుగుతుంది.

-2024 ఎన్నికలకు సన్నద్ధం కావాలని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చిన.

-జె. లక్ష్మీ నరసింహ యాదవ్, కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షులు.






ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 21:
డోన్ నియోజకవర్గం డోన్ పట్టణము లో వై ఎస్ ఆర్ నగర్, శ్రీరామ నగర్, పోచనగర్,కోర్ట్ రూట్, ఎమ్ ఆర్ ఓ ఆఫీస్ ,కూరగాయల మార్కెట్,పాతబస్టాండ్ సెంటర్ ప్రాంతాలలో మరియు అవులదొడ్డి,త్రిమ్మాపురం,కమగానీకుంట్ల,వెంకటనాయని పల్లి గ్రామాలలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జె. లక్ష్మీ నరసింహ యాదవ్,డోన్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామిపాల్గొని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ స్థానిక కోర్ట్ ముందర దీక్ష చేస్తున్న న్యాయవాదులకు మరియు అంగన్వాడీ వర్కర్స్ కు సంఘీభావం ప్రకటించడం జరిగింది,దేశము లో మోడీ అధికారంలోకి వచిన్నప్పటి నుంచి మరియు రాష్ట్రములో అధికారంలో కి వచ్చినాక అప్పుల్లో కూరుకొని పోయామని ఇప్పటి వరకు దేశములో ఒక నూతన సాగునీటి ప్రాజెక్ట్ కానీ,కొత్త పరిశ్రమలు కాని తీసుకరాలేదని,దేశములో ,రాష్ట్రములో నియంత పాలన చేస్తున్నారని,మీడియా ను,న్యాయ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకొని క్రూరమైన పాలన చేస్తున్నారని అందులో భాగమే ఈ భూ హక్కు చట్టం అని,ఈ చట్టం ద్వారా అధికారాలన్ని పలుకుబడి ఉన్న నాయకుల చేతిలోకి వెల్లుతాయని,సామాన్య ప్రజలకు న్యాయం జరగదని వారు అన్నారు,రాబోయె కాలములో 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేశములో ,ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ, విభజన హామీల అమలు ,రైతులకు 3 లక్షల వరకు రుణమాఫీ,వంటగ్యాస్ సిలిండర్ 500 కు ఇస్తాం, ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ,ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్ ను సవరించిస్తామని,అంగన్వాడీ ల సమస్యలను పరిష్కరిస్తామని మొదలైన అంశాల మేనిఫెస్టో తోప్రజల్లోకి వస్తున్నామని వారు వివరించారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలనే కృత నిశ్చయంతో కాంగ్రెస్ పార్టీ విజయానికి మనందరం సారదులుగా వ్యవహరించాలన్నారు. పునర్విభజన చట్టంలో ఉన్న హామీలను సైతం నెరవేర్చకుండా తుంగలో తొక్కి ఆంధ్ర ప్రజలను దారుణంగా మోసగించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఇంటికి పంపాలని , దేశంలో రిజర్వేషన్లు తీసేయాలనే కుట్రతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, బడుగు బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి, డోన్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి , డిసిసి ప్రదానకార్యదర్శి, వడ్డే సాంబ శివుడు,జిల్లా ఉపాధ్యక్షులు ఉన్నిగోర్ల జనార్ధన్ ,బోయ రమణ , సీనియర్ నాయకులు శేషయ్య,నాగ లక్ష్మయ్య, జి.నాగన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు పఠాన్ హబిబ్ ఖాన్ ,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నాగలింగం,ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి శివరాముడు,, డోన్ మండల అధ్యక్షులు వడ్డే రాజశేఖర్,ప్యాపిలి మండల అధ్యక్షులు ఎమ్.నాగసుబ్బయ్య,బేతం చర్ల మండల అధ్యక్షులు డి.రామాంజనేయులు,రాష్ట్ర బీసీ సెల్ కో ఆర్డినేటర్ ఉన్నిగొర్ల రామ్ భూపాల్ యాదవ్ , యస్ లక్ష్మన్న రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్,ఎస్సి సెల్ అధ్యక్షుడు ఆర్.మల్లికార్జున,జలదుర్గం గ్రామ అధ్యక్షుడు సి.నాగరాజు, ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి లోకనాథ్, డోన్ యూత్ కాంగ్రెస్ నాయకులు హనుమాన్,డోన్ మండల ఉపాధ్యక్షుడు సురేష్,డోన్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మధు,జి.శంకర్,ప్రశాంత్, జి.విష్ణు,పవన్,మిగతా కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.




- సాగునీరు వస్తుందని ఆశ ఒకవైపు.
- కన్నీళ్లే మిగులుతాయని ఆశ మరోవైపు.
-ఆశల మోసు పై అన్నదాతల ఆశ.

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు డిసెంబర్ 21:
రబీ పంటకు సాగునీరు ఇవ్వము రబీ పంట సాగు చేయొద్దని జిల్లా కలెక్టర్ మరియు ఇరిగేషన్ అధికారుల ప్రకటనలు గత నెలలో జారీ చేసిన విషయం విధితమే. అయితే బండి ఆత్మకూరు మండలంలో రబీ పంటపై అధికారుల ప్రకటనలకు సాగునీరు ఇవ్వం అన్న అంశంపై అన్నదాతలకు ఆందోళన కలిగిస్తుంది. వివరాల్లోకి వెళితే బండి ఆత్మకూరు మండలంలో కుందూ,కేసి కెనాల్, తెలుగు గంగ కాలువల క్రింద సుమారు వేలాది ఎకరాల్లో వరి పంటను అన్నదాతలు సాగు చేస్తున్నారు. అధికారులు మాత్రం సాగునీరు లేదంటున్నారు. తమ కళ్ళ ఎదుట కాలువల వెంట సాగునీరు వెళ్తా ఉంటే ఆశతో రైతులు తమ కష్టాలను గట్టెక్కించుకోవడానికి పంటలను సాగు చేస్తున్నారు. ఒకవేళ మధ్యలో సాగునీరు అధికారులు బంద్ చేస్తే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. మరి ఈ అన్నదాతల శాపం ఎవరిది. నిర్దేశిత సమయానికి తెలుగు గంగ, కేసి కెనాల్, కుందు నదికి సాగునీరు నిలుపుదల చేయకుండా ఇప్పటివరకు కూడా సాగునీరు విడుదల చేస్తూ సాగునీటి పై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకపోవడం అధికారుల తప్పిదమా..? లేక సాగునీరు వస్తూ ఉండడంతో రైతుల పంటలను సాగు చేయడం తప్పిదమా? లేక రైతులను అవగాహన పరుచుటలో మండల వ్యవసాయ అధికారుల లోపమా? ప్రశ్నార్థకంగా మారింది. బండి ఆత్మకూరు మండలంలో జోరుగా వరి నాట్లు వేస్తున్న మండల వ్యవసాయ అధికారులు రైతులకు, ఎందుకు నష్టపోతారు అని, సాగునీరు రాదు, అని ముందస్తు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా తెలుగు గంగ, కే సి కెనాల్, కుందూ నది అధికారులు స్పందించి సాగునీటి నిలుపుదలపై స్పష్టమైన సమాచారం అందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అంతేకాకుండా వరి పంట సాగు చేస్తున్న రైతులను నిలుపుదల చేయవలసిన బాధ్యత వ్యవసాయ అధికారుల పైన ఎక్కువగా ఉంది. ఒకవేళ సాగునీరు అంది, సాగుచేసిన కొంతమంది రైతులే బాగుపడితే మిగిలిన రైతుల శాపం అధికారులకు తగులుతుందని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు మండలాల్లో పర్యటించి రబీ పంట సాగుపై సందిగ్ధతను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బండి ఆత్మకూరు మండల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.





# ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు.

-పార్టీ ఆఫీసులో పార్టీ శ్రేణుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే శిల్పా.

-కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు శిల్పా కార్తీక్ రెడ్డి.




ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు డిసెంబర్ 21:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డిజన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎథిస్ కమిటీ చైర్మన్, శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శిల్పా కార్తీక్ రెడ్డి తో పాటు ఆత్మకూరు పట్టణ మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేసిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని.




ఆంధ్ర ప్రగతి పాణ్యం డిసెంబర్ 21:
పేద ప్రజల చదువులే ఉన్నత లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన నాడు నేడు కార్యక్రమంలో లో భాగంగా ట్యాబుల పంపిణీ కార్యక్రమం పాణ్యం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 158 ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు జగన్ మామయ్య పాటకు కోలాటం, జగన్ మామయ్య పాటలకు వేసిన నృత్యాలు చాలా వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు కోటయ్య , సుబ్రమణ్యం , వైఎస్ఆర్సిపి నాయకులు సూర్యనారాయణ రెడ్డి, చందమామ బాబు, వైస్ ఎంపీపీ పార్వతమ్మ, ఎంపీడీఓ దస్తగిరి, మండల జెసిఎస్ కన్వీనర్ సుమంత్ రెడ్డి, హెడ్ మిస్ట్రెస్ మేరీ సునీత, పాఠశాల కమిటీ చైర్మన్ కవిత రెడ్డి, కార్యకర్తలు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51.వ జన్మదినోత్సవం



కందుకూరు :
ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 51.వ జన్మదినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొని 51. కేజీల భారీ కేకును వైకాపా కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేస్తున్నటువంటి ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన వందలాది సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, పేదల మోముల్లో చిరునవ్వులను పూయిస్తున్న ఏకైక పాలనాదక్షుడు జగన్మోహన్ రెడ్డి అని మహీధర్ రెడ్డి ఉద్ఘాటించారు. పారదర్శకత, జవాబుదారీతనం, ముక్కుసూటి తనం ప్రస్ఫుటించేలా అద్వితీయమైనటువంటి పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఈ రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు